ఆదివారం, తెలంగాణ
# నినాదం
07 డిసెంబర్ 2025
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# మేడారం జాతరకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేయాలి

## సామాజిక సమస్యలపై బాలికలు అప్రమత్తంగా ఉండాలి

### ప్రిన్సిపాల్ సునీత




**నల్లబెల్లి, డిసెంబర్ 6 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి బాల్యవివాహాలు, బాలికలు–మహిళలపై హింస వంటి సామాజిక సమస్యలపై ప్రతి బాలికకు స్పష్టమైన అవగాహన ఉండాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ కె. సునీత సూచించారు. నల్లబెల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్స్ ఐ సి పి ఎస్ ,ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ చిన్న వయస్సులోనే సమాచారం, అవగాహన పెరిగితే భవిష్యత్తులో హక్కులను రక్షించుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. బాల్యవివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు అవకాశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఐసీపీఎస్ ఔట్రీచ్ పర్సన్ ఎం. శ్వేత బాల్యవివాహాల దుష్పరిణామాలను వివరించారు. మహిళలపై హింసకు వ్యతిరేకంగా చట్టపరమైన రక్షణలు, సహాయ సేవల గురించి విమెన్ హబ్ జెండర్ స్పెషలిస్ట్ హర్షిత అవగాహన కల్పించారు. సఖి సెంటర్ వర్కర్ బీ. స్వప్న సఖి కేంద్రాలలో లభ్యమయ్యే సేవలు, మహిళలకు అందుబాటులో ఉన్న సహాయక వ్యవస్థలపై వివరించారు.ఉపాధ్యాయుల బృందం సదస్సు నిర్వహణలో భాగస్వామ్యం అవడంతో కార్యక్రమం విజయవంతమైంది. విద్యార్థినులు చురుకుగా పాల్గొని ప్రశ్నలు అడగడం ద్వారా అవగాహన పెంపొందించుకున్నారు.

## పలిమెల మండలంలో బిఆర్ఎస్‌కు భారీ షాక్

### కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు



**మహాదేవపూర్ డిసెంబర్ 6, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో బిఆర్ఎస్ పార్టీ కి భారీ షాక్ తలిగింది. పలిమెల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, ఆయన సతీమణి పలిమెల మాజీ సర్పంచ్ జవ్వాజి పుష్పలత లు కాంగ్రెస్ పార్టీలో చేరడం చర్చనీయాంశంగా మారింది. శనివారం ఐటి పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు ఆదేశాల మేరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తిరుపతి, పుష్పలత లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి వారు ఆహ్వానించారు. మంథని మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధుకర్ కు నమ్మిన బంటుగా ఉన్న జవ్వాజి కాంగ్రెస్ పార్టీలో చేరటం పట్ల ఉమ్మడి మండలంలో జోరుగా చర్చ కొనసాగుతోంది. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన జవ్వాజి తిరుపతి కుటుంబం బిఆర్ఎస్ పార్టీలో చేరి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పలుమెల మండలంలో బిఆర్ఎస్ కు భారీ షాక్ తగిలినట్లు అయింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, పలిమెల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కట్కం అశోక్ తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం వల్లే సమాజంలో మౌళిక మార్పులు

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం):** రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన హక్కులు, అవకాశాల వల్లే దేశంలోని పేద ప్రజల జీవితాల్లో మౌలిక మార్పులు వస్తున్నాయని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి జె.రమేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్ అన్నారు. వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ 69వ వర్ధంతిని సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అసమానతలు, అస్పృర్శత కుల మతాల తారతమ్యం లేని సమాజం అంబేద్కర్ ఆశయమని, ఆ ఆశయ సాధనకై ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. రాజ్యాంగం అన్ని వర్గాలకు సమానంగా అవకాశాలు, హక్కులు కల్పించారన్నారు. హక్కులు, అవకాశాలను ప్రజలు ఉపయోగించుకొని ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష?, సురేష్, భారత జాతీయ మహిళా సమాఖ్య వనపర్తి పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, శ్రీదేవి, జ్యోతి, సుప్రియ, కాంతమ్మ, పానగల్ మండల కార్యదర్శి డంగు కురుమయ్య, మాజీ సహాయ కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ పరివార్ మండల కోఆర్డినేటర్‌కు మాతృవియోగం



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 06(నినాదం) :** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని రామవిలాస్ బజార్ లో కిసాన్ పరివార్ టీం మరిపెడ మండల ఇంచార్జ్ కారంపూరి వేంకటేశ్వర్లు తల్లి ఆకాల మరణం చెందడంతో యువదళపతి నానవత్ భూపాల్ నాయక్ కిసాన్ పరివార్ టీం జిల్లా కో ఆర్డినేటర్ హరిబాబు,సీరోల్ మండల ఇంచార్జ్ విష్ణునాయక్,యువ దళపతి యూత్ అధ్యక్షులు అశోక్ వేము,డోర్నకల్ ఇంచార్జ్ టీం రామూర్తి నాయక్ పూలదండ వేసి నివాళులు అర్పించారు.ఆ కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు.ప్రముఖ పారిశ్రామికవేత్త యువ దళపతి కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు నానవత్ భూపాల్ నాయక్ మరిపెడ మండల ఇంచార్జ్ కారంపూరి వెంకటేశ్వర్లుకు ఫోన్ ద్వారా పరామర్శించి,ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కిసాన్ పరివార్ టీం అండగా ఉంటుందని అధైర్య పడవద్దని తెలిపారు.

## జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ బి.రవి రాథోడ్

### ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష





**మహబూబాబాద్, డిసెంబర్ 06(నినాదం):** శనివారం జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ బి.రవి రాథోడ్ జిల్లాలో ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి సమగ్ర సమీక్షను, మండలాల ఆరోగ్య అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం 11.00 గంటలకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ మేడారం జాతర డ్యూటీలు, రాబోయే మేడారం జాతర కోసం వైద్య శిబిరాల ఏర్పాటుకు అవసరమైన మందులు, సిబ్బంది, అంబులెన్స్‌లు, తాగునీటి సౌకర్యాలు, సానిటేషన్ ఏర్పాట్లపై విభాగాధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీంలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల డ్యూటీలు ముందున్న ఎన్నికల కార్యక్రమాల్లో ఆరోగ్య సిబ్బంది విధులు, హెల్త్ సపోర్ట్ సర్వీసులు, మెడికల్ క్యాంప్స్ సంసిద్ధతపై మార్గదర్శకాలు ఇచ్చారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రదమచికిత్స కేంద్రం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.మహబూబాబాద్ జనరల్ ఆసుపత్రిలోని పాలియేటివ్ కేర్ సెంటర్, అసంక్రమిత వ్యాదుల నియంత్రణ క్లినిక్ ని సందర్శించారు. పాలియేటివ్ కేర్ సెంటర్ ద్వారా కేన్సర్, మూత్రపిండాల వ్యాధులు, నాడీవ్యవస్థ సమస్యలు వంటి దీరకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడే రోగులకు నొప్పి నియంత్రణ, మానసిక సహాయం, కౌన్సెలింగ్ సేవలు అందించడం అత్యంత అవసరమని తెలిపారు.NCD క్లినిక్‌లో షుగర్, రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు, క్యాన్సర్ గుర్తింపు వంటి అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, చికిత్స, ఫాలోఅప్ విధానాలను పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా ఈ సేవలను మరింత బలోపేతం చేసే చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ రోజు మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు మరియు ఆరోగ్య సిబ్బంది తో ప్రత్యేక జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్‌లో ANC సందర్శనాల వివరాలను MCH పోర్టల్ మరియు HMIS పోర్టల్ లో సమయానికి పూర్తిగా నమోదు చేయడం.గర్భిణీ స్త్రీల ప్రారంభ నమోదు మరియు 1వ, 2వ ANCలను PHCలో, 4వ ANCను నిర్దేశిత సమాయం లో చేయించడం.హై రిస్క్ ప్రెగ్నెన్సీలను ముందుగానే గుర్తించి, తగిన రిఫరల్ మరియు నిర్వహణ చేయడం.ప్రథమ గరిణీ స్త్రీల (ప్రైమి గ్రావిడా) కౌన్సెలింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ సాధారణ ప్రసవాల పట్ల విశ్వాసం పెంపొందించడం. మిడ్వైఫరీ సేవలను బలోపేతం చేయడం, ప్రైవేట్ ఆసుపత్రులలో అధిక సిజేరియన్ లపై నిరంతరం ఆడిట్లు మరియు తనిఖీలు చేయాలని అన్నారు కీటక జనిత వ్యాదుల నియంత్రణలో భాగంగా డెంగ్యు,మలేరియా, సిసనల్ వ్యాధులు అదుపులో ఉన్నాయని అన్నారు.

అసంక్రిత వ్యాదుల నియంత్రణ, హైపర్టెన్షన్, షుగర్, హృద్రోగాలు, క్యాన్సర్, కిడ్నీ సంబంధిత సమస్యల కోసం ఏర్పాటు చేసిన NCD క్లినిక్స్ పనితీరును సమీక్షించారు.30 ఏళ్లు పైబడి ఉన్న ప్రతి వ్యక్తికి తప్పనిసరిగా NCD స్క్రీనింగ్ చేయాలని PHC మెడికల్ ఆఫీసర్లు మరియు ANMలకు ఆదేశాలు జారీ చేశారు. ఒబేసిటీ, ధూమపానం, మద్యపానంపై ప్రజల్లో అవగాహన కల్పిన్చేందుకు IEC కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.క్షయ వ్యాధి నియంత్రణ కార్యక్రమం జిల్లా స్థాయిలో TB కేసుల నమోదు, ఫాలోఅప్, మరియు చికిత్స పూర్తిచేసే శాతంను పరిశీలించారు.TB రోగులకు Nikshay Poshan Yojana ప్రయోజనాలు సమయానుసారం అందజేయాలని ఆదేశించారు. క్షయనివారణ కోసం గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు, sputum collection మరియు CBNAAT పరీక్షలను పెంపొందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుదీర్ రెడ్డీ, డాక్టర్ లక్ష్మి నారాయణ,డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్ కుమార్, MCH నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రత్యూష,హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం,శారదా, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ,హెచ్.ఇ.ఓ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సమయానికే యూరియా సరఫరా చేస్తాం

### • మండల వ్యవసాయ అధికారి



**నల్లబెల్లి, డిసెంబర్ 6 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అవసరం కొండంతగా ఉంటే, అందుబాటులోకి వచ్చే యూరియా గోరంతగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా వచ్చిన సమాచారం తెలిసిన వెంటనే కోడి కూయకముందే విక్రయ కేంద్రాల వద్ద బారులు తీరడం రోజువారీ దృశ్యమైపోయింది. ఒక్కటి–రెండు బస్తాల యూరియా పొలాలకు సరిపోక పంటలకు అవసరమైన పోషకాలు అందక వర్షాకాలంలో దిగుబడి తగ్గిపోయిందని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ పనులు పక్కనబెట్టి మహిళలు, రైతు కుటుంబాలే రోజంతా క్యూల్లో నిలబడి చివరకు రెండు బస్తాలైనా దొరకకపోతే ఖాళీ చేతులతో తిరిగి వెళ్లాల్సి వస్తోందని చెబుతున్నారు. సమస్యలు లేకుండా యూరియా సరఫరా చేయాలని రైతు సంఘాలు, రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. యూరియా కొరత ఉండదు రైతులు ఆందోళన చెందవద్దు, అధికారులు. మరోవైపు యూరియా కొరతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి రజిత తెలిపారు. నల్లబెల్లి మండలంలో పంటల అవసరాలకు 70 మెట్రిక్ టన్నుల యూరియా ప్రస్తుతం అందుబాటులో ఉందని చెప్పారు. ఇప్పటివరకు 150 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేసినట్లు వివరించారు.మండల కేంద్రంలోని పిఎసిఎస్, విఎఫ్‌జి గుండ్లపహాడ్ పిఎసిఎస్ కేంద్రాల్లో నేడు యూరియా పంపిణీ జరగిందని తెలిపారు. రాబోయే సోమవారం మేడేపల్లి, నాగరాజుపల్లె పిఎసిఎస్‌ల ద్వారా పంపిణీ కొనసాగనుందని చెప్పారు. ప్రైవేట్ డీలర్ల ద్వారా కూడా యూరియా సరఫరా కొనసాగుతుందని వెల్లడించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆమె భరోసా ఇచ్చారు.

## రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

### • మున్సిపల్ మాజీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం):** రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని మున్సిపల్ మాజీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ అన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పెద్దమందడి మండలం మణిగిల్ల, జగత్ పల్లి గ్రామాలలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు సుఖేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి హయాంలో మనిగిల్ల గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. విద్యాధికులు పలుస శ్రీనివాస్ గౌడ్ గెలుపు గ్రామ అభివృద్ధికి మలుపని ఆయన అన్నారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు మాత్రమే గ్రామాల్లో కనిపిస్తున్నాయని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందో ప్రజలకు చెప్పాలని అన్నారు.ఓట్లు అడిగే కాంగ్రెస్ నాయకులను ఆసరా పింఛన్లు రూ.4000, తులం బంగారం, మహిళకు రూ.2500, కెసిఆర్ కిట్టు, విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, యువతకు ఉద్యోగాలు ఏమైనాయని నిలదీయాలని పిలుపునిచ్చారు. నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి కొనసాగాలంటే కెసిఆర్ సుపరిపాలన కావాలంటే బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి, కుమార్ యాదవ్, తెలుగు రాములు, గంధం పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ ఉంగ్లం తిరుమల్ తదితరులు ఉన్నారు.

## సీఎం పర్యటనతో నర్సంపేటకు ఒరిగిందేమీ లేదు

### • మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట డిసెంబర్ 6 (నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ద్వారా నర్సంపేట కి ఒరిగింది ఏమీ లేదని, నర్సంపేట నియోజకవర్గాన్ని గత రెండేళ్లుగా అభివృద్ధిని ఎండబెట్టారని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత , నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈసందరరేగా నర్సంపేటలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ నర్సంపేటను ఏమి అభివృద్ధి చేశారని కాంగ్రెస్ విజయోత్సవ సభ పెట్టారని విమర్శించారు. ముఖ్యమంత్రి హెలిపాడ్ ల్యాండింగ్ రాజుపేట ఏరియా ఎన్నికల కోడ్ విరుద్ధంగా ఉన్న మేము కంప్లైంట్ చేయలేదన్నారు. అడుగడుగున ఎన్నికల నియమావళి ఉల్లంఘించారు. మొదటిసారి ముఖ్యమంత్రి వస్తున్నాడు అని ఎమ్మెల్యే కాంప్రమైజ్ అయినందుకు అన్ని వర్గాల ప్రజలకు ఎప్పుడైనా ఏం ప్రకటిస్తారో అని ఆశతో నియోజకవర్గ ప్రజలు ఉన్నారు కానీ గాడిద గుడ్డు తప్ప ఏమీ రాలేదని విమర్శించారు. కేవలం సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల ప్రచారం కోసమే ముఖ్యమంత్రి స్థాయిలో మొట్టమొదటిసారి దిగజారి వచ్చినటువంటి వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు. సర్పంచ్ ఎన్నికలు వార్డు సభ్యులు ఎన్నికలు ఎన్నికలను ఎదుర్కొనే సత్తా స్థానిక ఎమ్మెల్యే లకు లేదా అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ రేవంత్ రెడ్డికి ఏజెంట్ గా పనిచేస్తున్నట్టు ఈ పర్యటన ద్వారా స్పష్టమైంది. మెడికల్ కాలేజ్ శంకుస్థాపన రెండోసారి చేయడం సిగ్గుచేటు అని అన్నారు. మెడికల్ కాలేజ్ , హాస్పిటల్ నేనే పూర్తి చేశానని సభలోఎమ్మెల్యే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అందరికి తెలుసు నర్సంపేటకు నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడే రింగ్ రోడ్డు ప్లాన్ చేసి, ఐదు కోట్ల రూపాయలు ఇచ్చిన టెండర్లు అయిపోయింది అట్టి పనిని ఆపింది మీరే కదా. నర్సంపేట నియోజకవర్గ రైతులకు సంబంధించిన సబ్సిడీ యంత్రాలు దిక్కులేదు. వరి , మొక్క జొన్న, పంటలు మన ప్రాంతం లో దాదాపు నష్టపోయాయి. రైతులకు 500 రూపాయల బోనస్ ఖాతాలో పడింది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిస్సిగ్గుగా చెప్పారన్నారు. ఇప్పటికి రాష్ట్రంలో 1269 కోట్లు బాకి ఉ న్నారు. ప్రతి పంటకు నీళ్లు ఇచ్చి కరెంటు ఇచ్చి పంటలకు ఉచిత పెట్టుబడి రైతుబంధు రూపంలో ఇచ్చి ధాన్యం కొనుగోలు చేసి అదుతేంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసింది కేసీఆర్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 11 కిలోమీటర్ల మోకాళ్ళ మీద నడిచినావు కదా పాదయాత్ర రూపంలో ఒక ముఖ్యమంత్రి పదకొండు సార్లు ప్రచారం చేసిండు. ఈ అబద్ధాలు బోగస్ మాటలు ఈ చిల్లర మాటలు ఆపండి .మేము కట్టిన మెడికల్ కళాశాలకు రెండోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత శంకుస్థాపన చేయించడం సిగ్గుపడాలి. రైతుల గురించి మాట్లాడలేదు. భరోసా ఇవ్వలేదు. నిన్నా నేడు యూరియా కష్టాలు రైతులకు తప్పలేదు. బోనస్ ఇచ్చాము అన్నారు. గత సీజన్ 1260 కోట్లు బకాయి ఉంది. సభ అంతా చీరెలు మీదనే నడిచింది. రైతు భరోసా ఎగ్గొట్టారు. ఎలక్షన్స్ ఉన్నాయని రైతు బంధు ఇచ్చారు. నిన్నటి సభలో ముఖ్యమంత్రి ద్వారా నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి పైన స్పష్టమైన హామీ ఎక్కడ కనబడలేదు. తుఫాన్ తో నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం పైన రైతులకు ఎలాంటి భరోసా ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్లు, మాజీ మండల అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ప్రోగ్రాం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** భూపాలపల్లి పోలీస్ డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ప్రోగ్రాం నిర్వహించారు. సైబర్ నేరాలను అరికట్టుటలో ప్రజలను భాగస్వామ్యం చేసే కార్యక్రమమైనా ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ప్రోగ్రాంని శనివారం భూపాలపల్లి పోలీస్ డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని తేజస్విని జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎస్సై సందీప్ కుమార్ డీ4సీ ఎస్సై శివకుమార్ పాల్గొని ప్రస్తుతం ఎక్కువగా జరుగుతున్న సైబర్ నేరాలైన డిజిటల్ అరెస్ట్, ఓటిపి ఆధారిత సైబర్ నేరాలు, ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్, ఏపీకే ఫైల్స్ ఫ్రాడ్స్ వంటి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైబర్ వారియర్ ఎస్. తిరుపతి, డి4సీ కానిస్టేబుల్ సుస్మిత, తేజస్విని జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ రాజిరెడ్డితో పాటు లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వృద్ధురాలిని కుటుంబసభ్యులకు అప్పగింత




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఇంటి నుంచి తప్పిపోయిన ఓ వృద్ధురాలిని భూపాలపల్లి పోలీసులు ఆమె కుటుంబసభ్యులకు అప్పగించారు. కాల్వ శ్రీరాంపూర్‌లో నివాసం ఉండే సర్దం కనకమ్మ అను వృద్ధురాలు భూపాలపల్లి పట్టణంలోని హైటెక్ కాలనీ లో తన కొడుకు దగ్గర ఉంటోంది. గత కొన్ని రోజుల నుండి ఆమె మానసిక సమస్యలతో బాధపడుతున్న క్రమంలో ఆమె కోడలు వారంతపు సంతకు వెళ్ళిన సమయంలో ఆ వృద్ధురాలు ఇంటినుండి బయటకు వెళ్లి తప్పిపోయింది. తప్పిపోయిన వృద్ధురాలిని గుర్తించిన శ్రీను అనే ఆటో డ్రైవర్ ఆమెను పోలీస్ స్టేషన్లో అప్పగించాడు. సముద్రాల తిరుపతి, స్రవంతి అను భూపాలపల్లి కానిస్టేబుల్స్ కాల్వ శ్రీరాంపూర్ లోని వృద్ధురాలు బంధువుల గురించి వాకబు చేసి వారు ఇచ్చిన సమాచారంతో ఆమె కోడలు సర్దాం హేమలకు స్టేషన్ హెచ్‌సీ మల్లయ్య ఆధ్వర్యంలో అప్పగించడం జరిగిందని సీఐ నరేష్ కుమార్ తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**నల్లబెల్లి, డిసెంబర్ 6 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా మండలంలో వివిధ కార్యక్రమాలు భారీగా నిర్వహించారు.నారక్కపేట మెయిన్ రోడ్ వద్ద దండెం రవీందర్, జన్ను అజయ్ ఆధ్వర్యంలో వడ్లూరి రామకృష్ణ మాట్ల శ్రీకాంత్, మామిడి శేఖర్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. సమాజానికి హక్కులు, అవకాశాలు అందించిన అంబేద్కర్ సేవలను ఈ సందరరేగా స్మరించారు. స్థానిక యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నల్లబెల్లి మండల కార్యాలయంలో ఎంపీడీవో డాక్టర్ జె. శుభానివాస్, ఎంపీవో రవి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు చేర్చి నివాళులు అర్పించారు. సమానత్వం, న్యాయం, సామాజిక సద్వ్యవస్థపై అంబేద్కర్ చూపిన మార్గం శాశ్వతమని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అభిద్ద్ అలీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. నందిగామ గ్రామంలో అభ్యుదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూడా ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అధ్యక్షుడు నత్తి శ్యామ్, కార్యదర్శి అడ్డ రాజు నేతృత్వంలో నామిడ్ల కమలాకర్, అడ్డ సుధాకర్, నత్తి సదానందం, అడ్డ నాగరాజు, అడ్డ ప్రభాకర్, బొమ్మకంటి లింగయ్య తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామాభివృద్ధికి సామాజిక చైతన్యం అత్యవసరమని యూత్ సభ్యులు అభిప్రాయపడ్డారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
7 నవంబర్
2025


# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**దుబ్బపల్లి సర్వేలేయన్స్ చెక్ పోస్ట్‌ను, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలనుతనిఖీ**

**శాంతియుత వాతావరణంలో ఎన్నికలే లక్ష్యం**

**కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు**

**ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేయండి పోలీస్ కమీషనర్**



**సుల్తానాబాద్, డిసెంబర్ 06(నినాదం):** పంచాయతీ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. శాంతి యుతవాతావరణంలోఎన్నికలే నిర్వహణ లక్ష్యం గా కట్టుదిట్ట మైన భద్రత ఏర్పాట్ల లలో భాగంగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబ్బపల్లి వద్ద వాహన తనిఖీలు చేపడుతున్న స్టాటిక్ సర్వే లేయన్స్ క్ పోస్ట్ నుఆయన సందర్శించారు. వా హన తనిఖీల వివరాల రిజిస్టర్ ను సీపీ తనిఖీ చే శారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా నగదు, మ ద్యం, ఇతర వస్తువులను అక్రమ రవాణాకు ప్రయ త్నించే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కే సులు నమోదు చేయాలని అధికారులకు సూచిం చారు. ప్రతీ వాహనాన్ని క్షుణ?ంగా తనిఖీ చేసి,అట్టి వాహనాల వివరాలను కచ్చితంగా నమోదు చే యాలని సూచించారు. సిబ్బంది వాహనాలను త నిఖీ సమయంలో తగిన జాగ్రత్త లు రేడియయం జాకెట్స్ వేసుకోవాలని, లైట్స్ అందుబాటులో ఉం చుకోవాలని స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని, ఎప్పుడు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. పెద్దపల్లి జోన్ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని చె క్ పోస్ట్ ల్ వద్ద నిత్యం వాహన తనిఖీలు చేపట్ట డం జరుగుతుందని తెలిపారు.అనంతరం గర్రెపల్లి గ్రామం మేజర్ గ్రామ పంచాయతీ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమీషనర్ సందర్శిం చారు. ముందస్తు సమాచారాల్ని సేకరించి ఏలాం టి సంఘటనలు ప్రచారం సమయంలో, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున, ఫలితాలు వెల్ల డించిన తరువాత ఎలాంటి అవాంఛినిఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆ దేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు లు అమలు చేయాలనీ . ఏ స మాచారం వచ్చినా, వెంటనే స్పందన తప్పనిసరి" అని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులపై, ట్రబుల్ మాంగర్స్ పై 24/7 పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ ఐ చంద్రకుమార్ తదితరు లు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివి



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 6 (నినాదం):** ఎంతో కష్టపడి దేశ భవిష్యత్తును ద ృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరికి ఆమోదయోగ్యమైన రాజ్యాంగని రచించి దేశ ప్రజలకు ఎంతో మేలు చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని అమిస్తాపూర్ యువత పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందరరేగా శనివారం అమిస్తాపూర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అమిస్తాపూర్ గ్రామ యువత నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్యాల నరేందర్, కేంద్యాల ఐదిండ్ల శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఫారుక్, ఎర్రన్న, మ చ్చేందర్, బొడ్డు వెంకటయ్య బొడ్డు, నర్సింలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

**పలు గ్రామ పంచాయతీలలో దండి సురేష్ విస్తృత ప్రచారం.**



**ఖమ్మం, డిసెంబర్ 06(నినాదం):** గ్రామాభివ ృద్ధి, నిజాయితీతో కూడిన పాలన కోసం సిపిఐ, సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం రఘునాథపాలెం మండలంలోని పంగిడి, చిమ్మపుడి, ఈర్లపుడి తదితర గ్రామాల్లో విస్త ృతంగా పర్యటించారు. ఇంటింటికి తిరిగి సిపిఐ, సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందరరేగా ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచార కార్యక్రమంలో దండి సురేష్ మాట్లాడుతూ అభివ ృద్ధే ధ్యేయంగా సిపిఐ క ృషి చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాలు అభివ ృద్ధి చెందాలంటే నిజాయితీపరులను, అభివ ృద్ధి కాముకులను ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ప్రభుత్వంపై పోరాడి నిధులు సాధించడంతో పాటు నిష్పక్షపాతంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలని అందుకు సిపిఐ అభ్యర్థులు సమర్థులని సురేష్ తెలిపారు. పంగిడి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూక్యా పోలి జామ్లా ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ పర్యటన కార్యక్రమంలో ఖమ్మం నియోజక వర్గ కార్యదర్శి ఎస్కే జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలాం, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, పిట్ల కృష?మూర్తి, బానోత్ వీరన్న, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో నరేంద్రమోడి పరిపాలన కొనసాగుతుంది

**ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం) :** భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో నరేంద్రమోడి పరిపాలన కొనసాగుతోందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ , బిజెపి జిల్లాఅధ్యక్షుడు కులాచారీ దినేష్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని పులాంగ్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ కాలంలో అణగారిన వర్గాల కోసం అదేవిదంగా సమాన న్యాయం,సమానమైన హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఈ రోజు ఆయన సూర్తితో నరేంద్ర మోడీ పరిపాలనకొనసాగుతోందని అన్నారు. ఆయన వర్ధంతి సందరరేగా నరేంద్ర మోదీ ఆయన జయంతి రోజున రాజ్యాంగదినం గా ప్రకటించడం జరిగిందన్నారు. ఆయన జ్ఞాపకార్థం ఆయన పుట్టినప్పటి నుంచి ఆయనచివరి రోజుల వరకు పంచ తీర్థాలు నిర్మించి ఆయన నివసించిన ప్రదేశం ఆయన చదువుకున్నప్రదేశం మొట్టమొదటిసారి ఆయన అడుగుజాడల్లో ఆయన సూర్తిగా ఈ రోజు నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగుతోంది అని తెలిపారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తు తరాలయువత ఆయన ఆశయ సాధన కోసం ముందుకు కదలాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నాగొల్లలక్ష్మీనారాయణ , బిజెపి జిల్లా కార్యదర్శి పోతంకర్ లక్ష్మీనారాయణ , ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివ, బిజెపి మాజీ కార్పొరేటర్ బట్టు రాఘవేంధర్,ఎస్సీ మోర్చా నాయకులు గణపతి, రాజు,సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవ విరాళాల సేకరణలో నిజామాబాద్ జిల్లా ముందంజ

**అభినందించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**గవర్నర్ చేతుల మీదుగా ట్రోఫీ బహూకరణ**



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం) :** సాయుద దళాల పతాక దినోత్సవ విరాళాల సేకరణలో నిజామాబాద్ జిల్లా గడిచిన పదేళ్లలో ఏకంగా ఏడు సార్లు ముందంజలో నిలిచి రికార్డు స ృష్టించింది. ఈ ఏడాది సైనిక సంక్షేమ నిధికి అత్యధిక విరాళాలు సేకరించిన సందరరేగా రాష్ట్ర గవర్నర్ జిష?దేవ్ వర్మ నిజామాబాద్ జిల్లా ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి రవీందర్ కు ట్రోఫీ బహూకరించారు. శనివారం సాయంత్రం సైనిక సంక్షేమ అధికారి, ఇతర సిబ్బంది సమీక ృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ క ృషా?రెడ్డిని కలువగా, కలెక్టర్ వారిని అభినందించారు. ఇదే సూర్తితో వచ్చే ఏడాది మరింత పెద్ద మొత్తంలో సైనిక సంక్షేమ నిధికి విరాళాలు సేకరించాలని సూచించారు. గా, తెలంగాణ ఆవిరావేం అనంతరం 2015వ సంవత్సరం నుండి రాష్ట్రంలో సాయుద దళాల పతాక దినోత్సవ విరాళాలను అత్యధిక స్థాయిలో సేకరించిన జిల్లాకు ఏటేటా ట్రోఫీలు అందిస్తున్నారని ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి రవీందర్ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ల తోడ్పాటుతో నిజామాబాద్ జిల్లా వరుసగా 2015 నుండి 2019 వరకు ఐదేళ్ల పాటు విరాళాల సేకరణలో ముందంజలో నిలిచి, ట్రోఫీలు అందుకుందని తెలిపారు. అలాగే, 2023లో, తాజాగా ఈ ఏడాది కూడా మొదటి స్థానంలో నిలిచి పదేళ్లలో ఏడు పర్యాయాలు నిజామాబాద్ జిల్లా ట్రోఫీని దక్కించుకున్నదని తెలిపారు. విరాళాల సేకరణలో జిల్లాను ముందంజలో నిలిపేందుకు తోడ్పాటును అందించిన వారందరికీ సైనిక సంక్షేమ అధికారి రవీందర్ క ృతజ్ఞతలు ప్రకటించారు.

## తాండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే..

**10 సంవత్సరాలు తర్వాత జరగాల్సిన అభివృద్ధిని తన 5 ఏళ్లలో చూపించా..**

**పంచాయతీ ఎన్నికల ప్రచార సభలో మాజీమంత్రి పువ్వాడ.**



**ఖమ్మం, డిసెంబర్ 6(నినాదం):** మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ధోరణి నాటి గ్రామాలకు దూరంగా ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా అభివ ృద్ధి చేసి గిరిజన కుటుంబాలే పాలకులుగా చేసే విధంగా చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీది ని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం ఇర్లపూడి,పంగిడి జింకల తండా, పరికల బోర్డు తండా గ్రామపంచాయతీలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా పంచాయతీలో 10 కితం జరగాల్సిన అభివ ృద్ధి పనులు చేయకుండా గత పాలకు గత పాలకులు నిర్లక్ష్యం వయిస్తే తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 10 సంవత్సరం తర్వాత జరగాల్సిన అభివ ృద్ధి పనులు మొత్తం 5 సంవత్సరాలు చేసి చూపించానని అన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్న ఏనాడు ప్రత్యక్ష పార్టీల గ్రామ నాయకుల జోలికి పోకుండా, వారి గ్రామాల సైతం అభివ ృద్ధి చేసిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీకే దక్కిందని అన్నారు. కానీ నేడు రాజకీయంలో అనుభవం ఉన్న కొంతమంది నాయకులు బ్లాక్మెయిల్ రాజకీయాలకు పాల్పడి గ్రామంలో ప్రతిపక్ష పార్టీలో పోటీ చేయకుండా అనేక దాడులు పడటం సిగ్గుచేటు అని అన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని, ఈ విషయాన్ని ప్రజలు గ్రహించి గ్రామాలను అభివ ృద్ధి చేసిన వ్యక్తులు మాత్రమే ఈ పంచాయతీ ఎన్నికల్లో తన ప్రతిని దులుగా ఎన్నుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జానీ మియా, సిపిఎం నాయకులు దొంగల తిరుపతిరావు, నవీన్ రెడ్డి, ఆయా గ్రామ సర్పంచుల అభ్యర్థులు,వార్డు సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యం

**మహబూబ్ నగర్ ఎస్ఈ బీమా నాయక్**



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, డిసెంబర్ 6 (నినాదం):** విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు రాకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు టిజిఎస్పీడీసీఎల్ మహబూబ్ నగర్ ఎస్ ఈ భీమా నాయక్ తెలిపారు. ప్రగతి బాటలో భాగంగా శనివారం జిల్లా కేంద్రం సమీపంలోని ఏనుగొండ లో ఆయన పర్యటించారు. ఏనుగొండలోని చైతన్య స్కూల్ సమీపంలో విద్యుత్తు లైనులను, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. విద్యుత్తు లైన్ల ను ఎప్పటికప్పుడు సరిచేయాలని, వేలాడకుండా చూడాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాన్స్ ఫార్మర్ ల వద్ద సరైన రక్షణ ఏర్పాట్లు చేయాలని, విద్యుత్తు లైన్ల కింద కంపచెట్లు లేకుండా తొలగించాలని తగు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో అవసరమైన అంచనాలను సిద్ధం చేసి పంపిస్తే త్వరగా పరిశీలించి మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఈ లక్ష్మణ్ , ఏడి మద్దిలేటి, ఏఈ నర్సిరెడ్డి, లైన్ ఇన్స్ పెక్టర్ , లైన్ మెన్ తదితరులు పాల్గొన్నారు.

## చనుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల

**ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరుతున్న సర్పంచ్ అభ్యర్థి భూపాల్ రెడ్డి...**






**కోదాడ/అనంతగిరి(నినాదం):** అనంతగిరి మండలం చనుపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ తరపున బలపరిచిన అభ్యర్థిగా పోటీలో ఉన్న నల్ల భూపాల్ రెడ్డి శనివారం నాయకులతో కలిసి మేనిఫెస్టోని విడుదల చేశారు.గ్రామంలోని ప్రతి ఒక్కరికి ఉచిత మంచినీటి కోసం ఒక మినరల్ వాటర్ ప్లాంట్ అందిస్తామని,గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లికి కానుకగా 25,000 రూపాయలు అందిస్తాం అని, వ ృద్ధులకు, వికలాంగులకు మరియు పెన్షన్ పొందే ప్రతి ఒక్కరికి గెలిచిన మొదటి నేలలోనే ఒక నేల పెన్షన్ ను అదనంగా 2,000 రూపాయలను అందిస్తాం. ( గ్రామములో 161 మంది పెన్షన్ పొందుతున్నారు వారందరికి అందిస్తాం అని, ప్రతి పేద కుటుంబ గ ృహ నిర్మాణానికి 50 సిమెంట్ కట్టలు అందిస్తాం అని, 1 నుండి 12 వ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులందరికీ స్కూల్ యూనిఫామ్స్, బుక్స్, 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తాం అని, ఈ మధ్యకాలంలో గుండె పోటు మరణాలను నివారించేందుకు మన గ్రామములో ఒక ఇంజెక్షన్ ను ఉచితంగా అందుబాటులో ఉంచుతాం 5సంవత్సరాలు పాటు. (ఒక ఇంజెక్షన్ ధర 40,000 రూపాయలు ఉంటుంది)అన్నారు. అంతేకాకుండాయువత చదువులో రాణించి ఉన్నత స్థితికి వెళ్లాలని వారి కోసం డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయడంతో పాటు గ్రామంలోని దురద ృష్టవశాతు ఎవరు మరణించిన వారి కుటుంబానికి తక్షణ ఖర్చుల నిమిత్తం 15,000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందిస్తాం అన్నారు.గ్రామంలో దురద ృష్టవశాతు ఎవరైన మరణిస్తే వారి మ ృతదేహంకు కరెంట్ ఫ్రీజర్ (శవపేటికను) అందిస్తాం అని భూపాల్ రెడ్డి మేనిఫెస్టోలో ప్రకటించారు...గ్రామానికి వచ్చే నిధులలో ఒక్క రూపాయ కూడా అవినీతి జరగకుండా నాకు వచ్చే గౌరవ వేతనం, నా సొంత నిధులను ఉపయోగించి గ్రామాన్ని అభివ ృద్ధి బాటలో నడిపించి ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామని తెలిపారు.

## గ్రామ అభివృద్ధి కై కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**గ్రామ ఎన్నికల ఇన్‌చార్జి ఏలూరు శ్రీనివాస్**



**ఖమ్మం, డిసెంబర్ 06(నినాదం):** గ్రామ అభివ ృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని గ్రామ ఎన్నికల ఇన్చార్జి ఏలూరు శ్రీనివాసరావు అన్నారు. శనివారం రాంక్య తండ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి వెంకన్న గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గ్రామంలో అనేక అభివ ృద్ధి పనులు నిర్వహించుకోవచ్చు అని అన్నారు. గతంలో ఎంపీటీసీగా గెలిచి ప్రజలకు స్థానికంగా అందుబాటులో ఉండి పలు కార్యక్రమాలు నిర్వహించిన వెంకన్న ఈ ఎన్నికల్లో గెలిపించి మంత్రి తుమ్మలకు బహుమానంగా అందించాలని అన్నారు. గ్రామ అభివ ృద్ధి కోసం కావలసిన నిధులను వారిద్వారా తీసుకొచ్చి పనులు నిర్వహించుకోవచ్చని అన్నారు. గ్రామ పెద్దలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సాయి ఈశ్వర చారి బలిదానం వృథా పోదు

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం) :** బీసీల రిజర్వేషన్ల సాధన కోసం అమరుడైన సాయి ఈశ్వర చారి మ ృతికి నిరసనగా బీసీ నాయకులు శనివారం నగరంలో నిరసన తెలిపారు. నగరంలోని హనుమాన్ జంక్షన్ విగ్రహాల పార్క్ లో గల పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంఘం జిల్లా నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. 56% ఉన్న బీసీలకు ఈ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూస్తే కొందరు అగ్రవరా?ల వారు అడ్డుకున్నారని ఆరోపించారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసాన్ని తట్టుకోలేక సాయి ఈశ్వర చారి పెట్రోల్ పోసుకొని ఆత్మాహుతి చేసుకోవడం తీవ్రంగా కలిచి వేసిందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. సాయి ఈశ్వర చారి బలిదానం వ ృథా పోదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మరియు ఇప్పుడు బీసీ ఉద్యమంలో మొదటగా ఆత్మార్పణ చేసింది విశ్వబ్రాహ్మణులేనని, నాటి తెలంగాణ సూర్తితో నేటి బీసీ ఉద్యమాన్ని కొనసాగిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు సత్య ప్రకాష్ అన్నారు. ప్రభుత్వాలు దిగివచ్చి మేమెంతో మాకెంత వాటా ఇచ్చేవరకు బీసీ ఉద్యమాన్ని ఆపే ప్రసక్తి లేదని నగర అధ్యక్షులు దర్శనం దేవేందర్ అన్నారు. కార్యక్రమంలో నరాల సుధాకర్ తో పాటు దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, కరిపె రవీందర్, సత్య ప్రకాష్, బగ్గలి అజయ్, శ్రీనివాస్, చంద్రకాంత్, సదానంద్, సురేందర్, గంగాధర్, గోపాలక ృష?, నగేష్, దయానంద్, వెంకటేష్, లక్ష్మణాచారి, మురళి తదితరులు పాల్గొన్నారు.






## ధర్మారంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**ధర్మారం నవంబర్ 6 (నినాదం) :** ధర్మారం మండల కేంద్రంలో ఈరోజు అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఘనంగా అంబేద్కర్ చౌరస్తాలో జరుపుకున్నారు. నవ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బొల్లి స్వామితో పాటు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల నిర్వాహకులు.. అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హెచ్చరిక**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం):** మీసేవ కేంద్రాల నిర్వహకులు నిబంధనలు అతిక్రమించి ప్రజలు, రైతులు, విద్యార్థుల నుండి అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ హెచ్చరించారు. శనివారం ఈడియం వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లాలోని మీసేవ కేంద్రాల నిర్వాహకులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 72 మీసేవ కేంద్రాల నిర్వహకులు నిబంధనలకు లోబడి పనిచేయాలని సూచించారు. అదనపు వసూళ్లకు పాల్పడే మీ సేవ కేంద్రాలను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. మీసేవ కేంద్రాల నిర్వహకులు తమ కేంద్రాలకు వచ్చే రైతులతో సహృదయంతో మెలిగి వారికి మంచి సేవలు అందించాలన్నారు. ప్రతి మీ సేవ కేంద్రంలో రేట్ చార్టు( ధరల పట్టిక ) తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. త్వరలోనే ఈడీఎం ఆధ్వర్యంలో బృందాలు ఏర్పాటు చేసి మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. ఎక్కడైనా నిబంధనలను విరుద్ధంగా వసూళ్లు చేస్తున్నట్లు తెలితే మీ సేవ రద్దు చేయడమే కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిర్వాహకులు సమయపాలన పాటిస్తూ గ్రామస్థాయిలో ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎం, మీసేవ కేంద్రాలు నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీనివాసులు భౌతిక కాయానికి నివాళులర్పించిన మాజీ మంత్రి సతీమణి



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం):** వనపర్తి పట్టణంలోని నాగవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ వనపర్తి పట్టణ మహిళ నాయకురాలు సాయిలీల భర్త శ్రీనివాసులు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి శనివారం వారి స్వగృహానికి వెళ్లారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి వాసంతి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, పలుస రమేష్ గౌడ్, పార్టీ నాయకులు తదితరులు
పాల్గొన్నారుజి

## కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ చేరిక



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం):** వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కిషన్ నాయక్ ఆధ్వర్యంలో పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ స్కూల్ తాండకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మూడవత్ రెడ్యా నాయక్, చంద్రు నాయక్, గోవింద్ నాయక్, రమేష్ నాయక్, హనుమంత్ నాయక్ తోపాటు పదిమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు

## స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోండి

**మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు**



**మహాదేవపూర్ డిసెంబర్ 6, (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని బెగ్లూరు లో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 న జరిగే గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో ప్రజలు తమ ఓటును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని ఆయన సూచించారు. ఎన్నికల సమయంలో వాట్సాప్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, సోషల్ మీడియా లలో రెచ్చగొట్టే, ఉద్దేశ పూరిత, వర్గ వైశ్యామ్యాలు, రేకెత్తించే వీడియోలు, పోస్టులు పెడితే గ్రూపు అడ్మిన్ లతోపాటు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ మహాదేవపూర్ ఎస్సైలు పవన్ కుమార్, సాయి శశాంక్ తోపాటు పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పానుగంటి చెన్నయ్య సేవాతత్పరుడు

**పోలీస్ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేసిన సంస్కర్త**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం):** పానుగంటి చెన్నయ్య సేవా తత్పరుడని, పోలీసు ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేసిన సంస్కర్త అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు. శనివారం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం బుద్ధారం గ్రామంలో పోలీస్ అధికారి పానుగంటి చెన్నయ్య సంస్మరణ సభ అంబేద్కర్ విజ్ఞాన సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై పానుగంటి చెన్నయ్య కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఒక కుగ్రామమైన బుద్ధారంలో దళిత కుటుంబంలో పుట్టి పోలీస్ కానిస్టేబుల్ గా జీవితం ప్రారంభించి సేవా గుణం అలవర్చుకొని సమాజములో కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకున్న చెన్నయ్య ధన్యజీవి అని కొనియాడారు. పోలీస్ కానిస్టేబుల్ హక్కులకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి పోలీస్ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి సంస్కరణలు సాధించారని గుర్తు చేశారు. అదేవిధంగా గ్రామంలో యువజన సంఘాలు ఏర్పాటు చేసి యువతలో చైతన్యం తెచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డారని అన్నారు. ఈ సమాజానికి చెన్నయ్య స్ఫూర్తి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆయన అభిమానులు పాల్గొన్నారు

## అంబేద్కర్ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు స్ఫూర్తి



- **అంబేద్కర్ వల్లే చిన్న రాష్ట్రాల ఏర్పాటు**
- **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు స్ఫూర్తి అని, అంబేద్కర్ వల్లే చిన్న రాష్ట్రాల ఏర్పాటు జరిగిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్3 వల్ల చిన్న రాష్ట్రాల ఏర్పాటు జరిగిందని, అందువల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యిందని అన్నారు. డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ హరిజన, గిరిజన, బడుగు బలహీన,మైనార్టీ వర్గాలకు పరిపాలనలో భాగస్వామ్యం కల్పించారని, అంబేద్కర్ ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్లు నాగన్న యాదవ్, కంచె రవి, నీలస్వామి, సంపత్ రెడ్డి, కరుణాకర్, ఎర్ర మన్యం, బషీర్, సత్యం తదితరులు ఉన్నారు.

## ఫ్రాడ్ క ఫుల్ స్టాప్


**పలిమెల ఎస్సై రమేష్**



**మహాదేవపూర్ డిసెంబర్ 6, (నినాదం):** ఫ్రాడ్ క ఫుల్ స్టాప్ ఆరువారాల సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలివెల మండలంలోని పంకెన కేజీబీవీ పాఠశాలలో సైబర్ సారథి లో భాగంగా విద్యార్థులకు పలిమెల ఎస్సై రమేష్ సైబర్ క్రైమ్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ క్రైమ్ పై అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని నేను నా వ్యక్తిగత సమాచారాన్ని అజాగ్రత్తగా ఇతరులకు పంచుకొనని, ఆన్లైన్లో తెలియని లింకులు నొక్కడం లేదా అనుమానాస్పద ఫోన్ కాల్లకు స్పందించనని, ధ్రువీకరణ లేకుండా ఆన్లైన్లో ఎవరికి డబ్బు బదిలీ చేయనని సైబర్ స్మార్ట్ గా ఉండి సైబర్ అవగాహనను పంచి, సైబర్ సురక్షిత తెలంగాణను నిర్మిస్తానని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా 1930 హెల్ప్ లైన్, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్, తక్షణమే ఫిర్యాదు చేస్తే పొందే ప్రయోజనం రోజుకు ఎంత కాల్స్ అందుతున్నాయి, ఎంత మొత్తం నష్టం జరుగుతుంది AI చాట్ బాట్ ఏజెంట్ ఉపయోగించి రిపోర్టింగ్ సమయాన్ని ఎంతవరకు తగ్గించవచ్చు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సివిల్, టీజీఎస్పి పోలీసులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేద్దాం

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకై ప్రతిఒక్కరు కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి చిన్నారెడ్డి, మేఘారెడ్డి లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మిల్లర్లు పెంచిన గడువును సద్వినియోగం చేసుకోవాలి



- **అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచన**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం):** రబీ 2024-25 సీజన్ కు సంబంధించి ప్రభుత్వం నుంచి ధాన్యం పొందిన బాయిల్డ్ రైస్ మిల్లర్లు సీఎంఆర్( కస్టమ్ మిల్లింగ్ రైస్) సమర్పించేందుకు పెంచిన గడువును సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ సూచించారు. శనివారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో జిల్లాలోని బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్ కు సంబంధించి సీఎంఆర్( కస్టమ్ మిల్లింగ్ రైస్) సమర్పించేందుకు ప్రభుత్వం మూడు నెలలు గడువు పొడిగించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మిల్లర్లు నిర్ణయిత గడువులోగా సీఎంఆర్ ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. అదేవిధంగా రబీ 2024-25 సీజన్ కు సంబంధించి జిల్లాలోని వివిధ గోడౌన్లలో ఉన్న 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేటాయించడం జరుగుతుందని, అందుకు సంబంధించిన సీఎంఆర్ కూడా నిర్నిత గడువులోగా మిల్లింగ్ చేసి అప్పగించాల్సి ఉంటుందని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్ మోహన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేయాలి

- **సర్పంచ్ అభ్యర్థి నక్క బంగారయ్య**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ అభ్యర్థి నక్క బంగారయ్య పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఓటు హక్కు కల్పించిన ప్రధాత అని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. పేదల కోసం అంబేద్కర్ ఎనలేని సేవలు చేశారని చెప్పారు. అనంతరం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. గ్రామం అభివృద్ధితోపాటు ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నానని చెప్పారు. నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన వెంట గ్రామస్తులు, అనుచరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం):** వనపర్తి మండలం కాశీంనగర్ నాగమ్మ తండా, ఎర్రగట్టు తండాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. నాగమ్మ తండకు చెందిన మూడవత్ భాగ్యమ్మ తోపాటు పలువురు యువకులు, ఎర్రగట్టు తండాకు చెందిన 40 మంది బీఆర్ఎస్ నాయకులు ఎం.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవల్లి రాములు, గ్రామ అధ్యక్షుడు బాలు నాయక్, శేఖర్, మార్కెట్ డైరెక్టర్ గోపాల్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు రంగదాసు, కురుమూర్తి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజు, మల్లేష్, బాబు, వెంకటేష్, యాదగిరి, తిరుపతి, శంకర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
7 డిసెంబర్ 2025



## సమాజ సేవలో పోలీసులు

### రహదారిపై గుంత పూడిచివేత

**మంథని డిసెంబర్ 6 (నినాదం)**

పోలీసులంటేనే కఠినంగా ఉంటారని సమాజంలో అభిప్రాయం ఉంది ..కానీ అందుకు భిన్నంగా శాంతిభద్రతలే కాకుండా సమాజంలో ఉన్న సమస్యలను సైతం తీర్చేందుకు ముందుంటున్నారు మంథని పోలీసులు . గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ఆదేశాల మేరకు శనివారం మంథని గోదావరిఖని ప్రధాన రహదారి నాగారం సమీపంలో పెద్ద గుంత ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించిన ఏసీపీ మంథని పోలీసులు సహకారంతో ఆ గుంతలు మట్టితో పూడ్చి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చేశారు. సమస్యలను పరిష్కరించిన పోలీసులకు వాహన దారులు కృతజ్ఞతలు తెలిపారు.




## గాయత్రి కళాశాల విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందచేత

**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 06 (నినాదం)**

సమికృత జిల్లా కలెక్టర్ నందు శుక్రవారం పెద్దపెల్లి టాస్క్ రీజనల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాల నుండి ఐదుగురు విద్యార్థినులు ఎన్నికయ్యారు. డి.స్రవంతి, సానియా తరణం, కే.శశాంక,కే.మానస వీరికి టాటా ఎలక్ట్రానిక్స్ లోను మరియు నాజరిన్ సుల్తానా ఆప్టికల్ హెల్త్ సొల్యూషన్స్ మరియు టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఉద్యోగాలు సాధించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగ నియామక పత్రాలను అందుకున్న విద్యార్థినులను గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్,ప్రిన్సిపల్ జే.రవీందర్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## మండలంలో ఎన్నికలు లేని గ్రామ పంచాయతీ నాయకంపల్లి

**ధర్మారం డిసెంబర్ 6 (నినాదం)**



మండలంలోని నాయకంపల్లి తండా గ్రామపంచాయతీ కి ఇవి రెండవసారి ఎన్నికలు కాగా ఈ ఎన్నికల్లో శనేని రవి సర్పంచిగా ఏకగ్రీవం గా ఎన్నుకోబడ్డాడు ఈ గ్రామపంచాయతీలో మొత్తం ఆరు వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఈ గ్రామ పంచాయతీకి ఎన్నికలు ఉండవన్న మాట.

## విధుల్లో చురుగ్గా హోంగార్డ్ ఖదీర్

### రామగుండం సిపి చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకున్న హోమ్ గార్డ్ ఖదీర్

**చెన్నూర్ డిసెంబర్ 6 (నినాదం)**



చెన్నూర్ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ ఖదీర్, హోంగార్డ్ విధుల్లో చురుగ్గా పాల్గొంటూ కేసులు చేదించడంలో నిఘా నేత్రాలు ఎప్పటికప్పుడు పని చేసేలా చూసుకుంటూ, పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనాలు మరియు ఇతర నేరాలు సిసిటివి కెమెరాలు ద్వారా పోలీసులు ఛేదించడానికి కృషి చేసిన హోంగార్డ్ ఖదీర్ కు రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, ఐ పి ఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది హోంగార్డ్ ఖదీర్ కు సిపి అభినందించడం జరిగింది.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..

**జమ్మికుంట, డిసెంబర్ 6 (నినాదం)**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో శనివారం మోత్కుల గూడెం చౌరస్తా వద్ద అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సామాజిక విప్లవ మహోపాధ్యాయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ .కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. కాగా ఈ కార్యక్రమంలో జమ్మికుంట నగర కార్యదర్శి పాలిక నిరూప్ సంయుక్త కార్యదర్శి ఎండి ఆరిఫ్, బి.శశాంక్ ,సిహెచ్ రోహిత్,అనిల్ అలాగే విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఈశ్వరాచారికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

### బీ.సీ.జే.ఏ.సీ,జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉషా డిమాండ్



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 06 (నినాదం)**

బీ.సీ రిజర్వేషన్ల కోసం హైదరాబాద్‌లో ఆత్మాహుతి చేసుకున్న ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం రూ.1కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బీ.సీ. జే.ఏ.సీ.పెద్దపల్లి జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉషా డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి బీ.సీ ల పట్ల జరుగుతున్న సామాజిక దాడులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ,ఇటీవల నల్గొండ జిల్లా కేంద్రంలో జనరల్ స్థానంలో పోటీకి నామినేషన్ వేసిన బీసీ అభ్యర్థి భర్త పట్ల జరిగిన అనాగరిక సంఘటన సభ్య సమాజానికి సిగ్గుచేటు అన్నారు. అంతే కాకుండా బీసీ రిజర్వేషన్లను కోరుతూ ఈశ్వరాచారి ఆత్మబలిదానం తీవ్రంగా కలచి వేసిందన్నారు.ఇది ముమ్మాటికి ఆత్మహత్య కాదు.. ప్రభుత్వం చేసిన హత్యేనని ఆమె ఆరోపించారు.ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఈశ్వరాచారి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియాతో పాటుగా వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు.వారి పిల్లలకు పీజీ వరకూ ప్రభుత్వ ఖర్చులతో విద్యాభ్యాసం చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీ.సీ రిజర్వేషన్ల పేరిట కల్లబొల్లి కబుర్లు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలు ప్రాణాలను తీసుకొని బొందలో పడటం కాదని,ఆ పార్టీలనే బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. బీసీలను సంఘటితం చేస్తూ ఒక్కతాటిపైకి తీసుకువచ్చి బీ.సీ రిజర్వేషన్లు సాధిస్తామని పేర్కొన్నారు. ఇందుకు గాను బీసీ బిడ్డలు ఇంటికొకరు ఉద్యమ బాట పట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్, జిల్లా కన్వీనర్లు సలేంద్ర కొమురయ్య, సిరవేని స్వప్న,మిట్టపల్లి శ్రీనివాస్, కలవేని రవి,విశ్వకర్మ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సైకిల్ వితరణ

**జమ్మికుంట, డిసెంబర్ 6 (నినాదం)**

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుకుంటున్న వైశ్య విద్యార్థిని కాంతం శరణ్య కు లేడీస్ సైకిల్ బహుమతిగా ఇచ్చారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు అయితు రమేష్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం శరణ్యకు సైకిల్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని అందులో భాగంగా నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన 8వ తరగతి చదువుతున్న శరణ్యకు వాసవి క్లబ్ నుండి సైకిల్ బహుమతిగా ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణిగుంట్ల రాజు, ఐపిసి తాజా భాస్కర్ జిల్లా ఆఫీసర్లు కంపా సురేందర్ ఆకినపల్లి శ్రీనివాస్ రావికంటి నీలకంఠం ఐతా సుధాకర్ అయితు శ్రీనివాస్ రావి కంటి వినయ్. సోదం సత్యం ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.



## భారత దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### ఘనంగా వర్ధంతి దినోత్సవాలను జరిపిన ఏ.జి.పి ఉప్పు రాజన్న

**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 06 (నినాదం):**

భారత రాజ్యాంగ రచయిత,బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన,సీనియర్ న్యాయవాది ఏ.జి.పి మాజీ కౌన్సిలర్ ఉప్పు రాజన్న. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత కుటుంబంలో జన్మించి గొప్ప సంఘసంస్కర్తగా న్యాయం నిపుణుడిగా,భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.ఆయన చిన్న వయసులోనే అంటరానితనాన్ని సామాజిక వివక్ష లాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొని వాటిని, చదువు ద్వారా సమాజంలో మార్పు తెచ్చే మార్గాన్ని ఎంచుకున్నారు. అంతేకాకుండా అంబేద్కర్ అణగారిన వర్గాల హక్కుల కోసం, అంటరానితనం కులతత్వం సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి తన జీవితాన్నే ప్రజా శ్రేయస్సు కోసం అంకితం చేశారన్నారు.భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర చాలా విలువైనదని,భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా కూడా పని చేశారన్నారు. అంతటి మహనీయుని వర్ధంతి సందర్భంగా వారి స్మృతిగతులను గుర్తు చేసుకుంటూ ప్రతి భారతీయ పౌరులు వారి ఆశయ సాధనకై కృషి చేయాలన్నారు. మరొకసారి వారికి ఘనంగా నివాళులర్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాగుల ఓదెలు, బల్మూరి దేవేందర్ రావు,విశ్వనాథం, దుబాసి కుమార్,ఆర్.టి.వో చిన్నా, ఆసిఫ్,కాలీద్, అశోక్,చందు, తాళ్ళ కళ్యాణ్,రామారావు అంబేద్కర్ యువజన నాయకులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి





**మంథని టౌన్ డిసెంబర్ 06 (నినాదం):**

మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో చదువుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలని సూచించారు. అలాగే డ్రగ్స్ నిర్మూలనకు విద్యార్థులు అందరూ చేయూతను అందించాలని కోరారు.

ఈ కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీనివాస్, అధ్యాపకులు , సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవ కరపత్రాలను విడుదల చేసిన శ్రీహరి రావు

**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్6.(నినాదం):**

బంగాల్పేట్లోని మహాలక్ష్మి ఆలయ మూడవ వార్షికోత్సవం కరపత్రాలను శనివారం కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీహరి రావు విడుదల చేశారు... ఈ సందర్భంగా మహాలక్ష్మి గుడి చైర్మన్ కొడకల శ్రీకాంత్ వార్షికోత్సవానికి రావాల్సిందిగా శ్రీహరి రావును, అలాగే నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి ని ఆహ్వానించారు.. ఈనెల 15 సోమవారం నిర్వహించే వార్షికోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు రావాలని వారు కోరారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో బంగాల్పేట్ యువజన సంఘం అధ్యక్షులు పెందం శ్రీను, సంఘ సభ్యులు నరేష్ గౌడ్, కారే సుధాకర్,



గాజుల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు..



## నామినేషన్‌ల పరిశీలన

**వెల్గటూర్,డిసెంబర్06(నినాదం న్యూస్)**

మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మూడవ విడత నామినేషన్ ల ప్రక్రియ శుక్రవారంతో పూర్తి అయింది.ఆశావహుల నుండి చివరిదైన మూడో రోజు దరఖాస్తులు వెల్లువెత్తాయి.వచ్చిన దరఖాస్తుల స్క్రూటినీ ప్రక్రియ శనివారం కొనసాగింది.అభ్యర్థుల నుండి ఒకే స్థానానికి ఒకటికి మించి వచ్చిన దరఖాస్తుల ఉపసంహరణతో స్క్రూటినీ ప్రక్రియ కొనసాగింది.అర్హులైన దరఖాస్తులను నిర్ణయించి ఆయా క్లస్టర్లలో వివరాలు పొందు పరిచారు.తొమ్మిదవ తేదీన ఉపసంహరణలు,అభ్యర్థుల గుర్తులు ప్రకటించనున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏకగ్రీవ నూతన సర్పంచులు





### కాంగ్రెస్ పార్టీలో చేరిన పొంకూరు, కప్పనపల్లి ఏకగ్రీవ సర్పంచులు

### పార్టీలోకి ఆహ్వానించిన నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీహరి రావు

**నిర్మల్ ప్రతినిధి, (సారంగాపూర్) డిసెంబర్ 6 (నినాదం):**

సారంగాపూర్ మండలం స్వర్ణ (పొన్కుర్) గ్రామ సర్పంచ్ గా కొత్తింటి మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు శనివారం ముగిసింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అబ్దుల్ ఆసిఫ్ నామినేషన్ ఉపసంహరించుకోవడంతో మల్లేష్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికైన మల్లేష్ హస్తం పార్టీలో చేరారు. అలాగే మామడ మండలం కప్పన్ పల్లి గ్రామ సర్పంచ్ గా చుంచు బాపు లింగన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని శ్రీహరిరావు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించి అభినందించారు. ఇందులో నిర్మల్, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమ భీమ్ రెడ్డి, అబ్దుల్ హదిల్, సారంగాపూర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజ మొహమ్మద్, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కొంకూరు స్వర్ణ గ్రామ మాజీ సర్పంచ్ ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

